విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.16 .10.2017.

# పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లలో "ఓపెన్‌హౌస్" కార్యక్రమాలు

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను గుర్తుచేస్తూ విజయవాడ నగర కమీషనరేట్ పరిధిలో అవగాహన ర్యాలీలు, పోలీస్ శాఖలో వివిధ విభాగాల పనితీరును వివరించేందుకు ప్రదర్శనలు, వివిధ ప్రదేశాల్లో బ్యానర్లు మరియు పోస్టర్లను ప్రదర్శించడం, పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు, కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులకు పోలీస్ శాఖకు అనుబంధమైన వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ మరియు కార్టూన్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే "ఓపెన్‌హౌస్" కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పోలీస్ శాఖకు అనుబంధమైన చిత్రాలు మరియు స్లైడ్స్ ప్రదర్శించడం మరియు మృతి చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబాల ప్రయోజనాలు, పరామర్శలు మరియు ఇతర సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది.

వారోత్సవాల్లో భాగంగా ది. 16.10.17న విజయవాడ పోలీస్ కంట్రోల్ రూమ్, ఒన్‌టౌన్, టూటౌన్, భవానీపురం, కృష్ణలంక, సూర్యారావుపేట, సత్యనారాయణపురం, ఇబ్రహీంపట్నం, మాచవరం, ఉయ్యూరు టౌన్ మరియు రూరల్, ఉంగుటూరు, పెనమలూరు, పమిడిముక్కల, కంకిపాడు, నున్న మరియు గన్నవరం పోలీస్‌స్టేషన్‌లలో ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ పనితీరు, శాంతి భద్రతల పరిరక్షణ మరియు సమాజంలో పోలీసు శాఖ పాత్ర అలాగే వివిధ రకాల ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించి, అవగాహన కలిగించడం జరిగింది.

కార్యక్రమంలో లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్, ఆయా డివిజన్‌ల ఏసిపిలు, పోలీస్‌స్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రేపు జరగబోయే కార్యక్రమాలు:**

1) వారోత్సవాల్లో భాగంగా ది. 17.10.17 శైలజా సినిమా థియేటర్ నందు ఉదయం 8 గంటలకు యముడు చిత్ర ప్రదర్శన, ది. 18.1.17న జయరామ్ సినిమా థియేటర్ నందు సింగం-3 చిత్ర ప్రదర్శన మరియు ది. 20.10.17న కళ్యాణ చక్రవర్తి సినిమా థియేటర్ నందు విక్రమార్కుడు చిత్రాలను ఉచితంగా ప్రదర్శించడం జరుగుతుంది. విధ్యార్థులు మరియు ప్రజలు అందరు ఆహ్వానితులే.

2) ది. 17.10.17న విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో గల జోతి కన్వేషన్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యహ్నం 2 గంటల వరకు స్వచ్ఛంద రక్తదాన శిబిరం అలాగే ఉచిత కంటి పరీక్షలు, ఎముకలు మరియు కీళ్ళవ్యాదులకు సంబంధించిన మరియు సాధారణ ఉచిత వైద్య పరీక్షలు ప్రజలకు నిర్వహించడం జరుగుతుంది. అదేవిదంగా ఆర్మడ్ రిజర్వ్ వారి ఓపెన్ హౌస్‌లో భాగంగా వెపన్స్, బాంబ్ డిస్‌ఫోజల్ గురించి మరియు డాగ్‌స్కాడ్ గురించి తెలియచేయడం జరుగుతుంది.

3) ది. 17.10.17న విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్.ఏ.సి. ఫంక్షన్ హాల్ నందు ఉదయం 8.30 గంటలకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న వివిధ కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులకు పోలీస్‌కు అనుబంధమైన వక్తృత్వ, వ్యాసరచన మరియు పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.

-- xx --